అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 14 నవంబర్ 2025 పేజీలు : 04

# ఆహ్లాదం,ఆనందానికి నిలువెత్తు నిదర్శనం

## పుట్టపర్తి చిత్రావతి నదీ తీరాన చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ




పార్క్ ను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే తదితరులు

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త**

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గురువారం చిత్రావతి నది తీరాన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సత్యసాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్, జోయలుక్కాస్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జాలీ జాయ్అలుక్కాస్ లతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ సత్య సాయి చిల్డ్రన్ పార్కును ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బాబా ప్రపంచ మానవాళికి ప్రేమ స్వరూపుడై భక్తుల మదిలో నిలిచిపోయాడన్నారు. పుట్టపర్తికి వచ్చే భక్తులకు ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలను సమకూర్చమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని చెప్పారు. జాయ్అలుక్కాస్ గ్రూప్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద ..1.20 కోట్ల నిధులతో శ్రీ సత్యసాయి పార్క్ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధుర రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి అన్ని సదుపాయాలు సమకూర్చడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, సత్యసాయి బాబా తన బోధనలతో ప్రపంచ దేశాలను పుట్టపర్తి వైపు చూసేలా చేశారన్నారు. బాబా చూపిన బాటలోనే పుట్టపర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామన్నారు. మాజీ మంత్రి శ్రీ పల్లె రఘునాథ రెడ్డిమాట్లాడుతూ సత్య సాయి బాబా తన సేవాస్ఫూర్తితో విద్య, వైద్యము, త్రాగునీరు పేదలకు అందించారని ఆయన సేవలు మరవరానివని, శత జయంతి ఉత్సవాలలో పుట్టపర్తికు వచ్చే భక్తులకు ఈ పార్కు ఈ చిత్రావతి బ్యూటిఫుల్ ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలియజేశారు. జాయ్అలుక్కాస్ మేనేజింగ్ ఫౌండేషన్ అధినేత జాలి జోయాలుకాస్ మాట్లాడుతూ పుట్టపర్తిలో భగవాన్ సత్యసాయిబాబా నడియాడిన చిత్రావతి నది తీరాన కొత్తగా ప్రారంభించిన ఈ పార్క్ ఆధునిక వినోద మరియు పర్యావరణ అనుకూల సౌకర్యాలు కలిగి ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వంద శాతం విజయం సాధించాలి



టీడీపీ కమిటీలలో ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి సవితమ్మ

- టిడిపి కార్యకర్తలే పార్టీ కి కొండంత బలం
- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా
- టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారంలో మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి నవంబర్ 13 ప్రభాత వార్త**

టీడీపీ మండల, గ్రామ, వార్డు, బూత్ లెవల్ కమిటీలు సమన్వయంతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వందశాతం స్థానాల్లో పార్టీ మద్దతుదారులు విజయం సాధించేలా కృషి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. పెనుకొండలోని పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని 5 మండలాల పార్టీ అధ్యక్షులు క్లస్టర్, యూనిట్ ,బూత్ , గ్రామ, వార్డు, బూత్ లెవల్ కమిటీల సభ్యులతో ప్రమా ణ స్వీకారం చేశారు. ముందుగా పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి పార్టీ కార్యాలయం వరకు నాయకులు కార్యకర్తలతో కలసి ర్యాలీగా వెళ్లారు. పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు తాము అండగా ఉంటున్నామని , కొందరికి పదవులు వచ్చాయని, మరికొందరికి రానున్న రోజుల్లో వస్తాయన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాల చేపడతామని చెప్పారు. నూతనంగా నియమింప బడ్డ కమిటీ సభ్యులు కార్యకర్తలకు నాయకులు అందుబాటులో ఉండి వారికి న్యాయం చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ప్రజల మనసుల్లో నిలిచిన పార్టీ టిడిపి అని , మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిస్వార్థ నిబద్ధత ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు స్ఫూర్తిదాయక మార్గదర్శకాలు. ఈ విలువలే మన పార్టీ బలం. ప్రతి బూత్ స్థాయిలో మన పసుపు జెండా ఎగురవేయాలని .ఇంచార్జీలుగా నియమితులైన మీ అందరికి ఇది కేవలం బాధ్యత మాత్రమే కాదు ఇది ఒక గౌరవం, అని మీరు ఇప్పుడు తెలుగుదేశం పార్టీ బలం, ప్రజల విశ్వాసం, ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉండి, వారి సమస్యలు విని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను సోషల్ మీడియా లో తిట్టుకొట్టాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట రమణ ,రాష్ట్ర స్థాయి డైరెక్టర్ లు ,నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెనుకొండ గిగిదీ కళ్యాణ మండప అభివృద్ధికి నిధులు ఛైర్మన్ బీ.ఆర్. నాయుడుకి కృతజ్ఞతలు.. పెనుకొండ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా టిటిడి ఛైర్మన్ బీ ఆర్. నాయుడు తీసుకున్న నిర్ణయాలకు మంత్రి సవితమ్మ ధన్యవాదాలు తెలిపారు. పెనుకొండ పట్టణంలోని టిడిపి కళ్యాణ మండపం అభివృద్ధి పనుల కోసం టిటిడి బోర్డు ద్వారా ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని ఆమె వెల్లడించారు. అదేవిధంగా, పెనుకొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో 16 భజన మందిరాల నిర్మాణం కు కూడా మంజూరయ్యని మంత్రి సవితమ్మ తెలిపారు..

# పుట్టపర్తికి పండుగ శోభ

## ప్రారంభమైన మహా నారాయణ సేవ



మహా నారాయణ సేవలను ప్రారంభిస్తున్న ఆర్జే రత్నాకర్



మహా సమాధి చెంత నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు.

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త:**

సర్వమతాలకు నిలయమైన సత్యసాయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మహా నారాయణ సేవ కార్యక్రమాన్ని మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, ఆల్ ఇండియా సంస్థల అధ్యక్షుడు నిమేష్ పాండే తో కలిసి ప్రారంభించారు. గురువారం ప్రశాంతి నిలయంలోని నార్త్ బ్లాక్ వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శతజయంతి వేడుకలకు తరలివస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉదయం అల్పాహారం మొదలుకొని రాత్రి భోజనం వరకు పది రోజులపాటు ఈ కార్యక్రమం నిర్విరామంగా జరగనుంది. అంతేకాకుండా విడిది చేయడానికి ప్రత్యేక వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి, మరుగుదొడ్లను సైతం అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని మరో నాలుగు ఆహార కేంద్రాలతో ముందస్తు ఏర్పాట్లు చేశారు.

**అలరించిన వేణు గానామృతం**

ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభా మండపంలో గురువారం సాయంత్రం అనిర్బన్ రాయ్ బృందం నిర్వహించిన వేణు గానం భక్తులను ఎంతగానో అలరించింది. సాయంత్రం వేద పఠనంతో ప్రారంభించి, వేణు గానంతో సత్యసాయి గీతాలను ఆలపిస్తూ భక్తులకు శ్రవణానందాన్ని కలిగించారు. అనంతరం శ్రీ సత్యసాయి హయ్యర్ సెకండరీ కళాశాలకు చెందిన విద్యార్థినులు అద్భుతమైన నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకంలో శ్రీరామ ధర్మ పాలన, సత్య సాయి సందేశం లను తెలియజేస్తూ ప్రదర్శించబడింది. అనంతరం విద్యార్థులకు అనిర్బన్ బృందానికి ట్రస్ట్ వర్గాలు సత్య సాయి చిత్రపటంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి విద్యార్థులతో పాటు తల్లితండ్రులు సేవాదళ్ సభ్యులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




వేణు గానం చేస్తున్న అనిర్బన్ బృందం

# మా ప్రాణం మీరే.. ఊపిరి ఉన్నంత వరకు మీ కోసమే పని చేస్తాం

- పరిటాల కుటుంబం కలలో కూడా తప్పు చేయదు.. చేస్తే కాలర్ పట్టుకుని నిలదీయండి
- పార్టీ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పరిటాల సునీత ఉద్వేగభరిత ప్రసంగం




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత




ప్రమాణ స్వీకారం చేస్తున్న వివిధ కమిటీ సభ్యులు

**అనంతపురం రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త**

మా ప్రాణం మీరే,మీరే మమ్మల్ని ముందుండి నడిపించారు, మా ఊపిరి ఉన్నంతవరకు మీ కోసమే పని చేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం అట్టహాసంగా సాగింది. అనంత రూరల్ మండలం కక్కలపల్లి సమీపంలో ఉన్న ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో వందలాదిగా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పసుపు జెండాకు వందనం చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ఇతర నాయకులు ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం నియోజక వర్గంలో మరణించిన తెలుగుదేశం పార్టీ సభ్యులకు నివాళి అర్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపికైన 1350మంది బూత్, గ్రామ, యూనిట్, క్లస్టర్, మండల కమిటీల సభ్యుల చేత ఉమ్మడిగా ప్రమాణ స్వీకారం చేయించి వారందరికీ శాలువాలు పూలతో సన్మానం చేశారు. కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులు మరియు మనోహర్ నాయుడు, ఆదోని కృష్ణమ్మ, తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు అంజనప్ప ఇతర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో ఎంతో మంది కష్టపడి నాయకులు పనిచేశారని వారందరికీ తగిన గుర్తింపు నిచ్చే బాధ్యత తమది అన్నారు. ఇప్పటివరకు చాలామంది నాయకులకు ప్రభుత్వ పరంగా పార్టీ పరంగా పదవులు వచ్చాయని వారు బాధ్యతా యుతంగా పనిచేయాలని సూచించారు. ఇంకా కొన్ని పదవులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరలోనే ఎంపిక చేస్తామన్నారు. పార్టీలో చిన్న చిన్న సమస్యలు వస్తూ ఉంటాయని వాటన్నింటినీ మనసులో పెట్టుకుని ఇంట్లో అలిగి కూర్చోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు. మీకు ఏ సమస్య ఉన్న పరిటాల కుటుంబం 24/7 అందుబాటులో ఉంటుందని స్పష్టంచేశారు. నియోజకవర్గంలో ఇప్పటికే చాలా అభివృద్ధి కార్యక్రమాలుజరుగుతున్నాయని ఇంకా మీ గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఇంకా పింఛన్లు రానివారు, ఇళ్ల స్థలాలు వంటి సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సమస్యలన్నింటినీ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే అవన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మనల్ని నమ్మి ఓటు వేసిన ప్రజలకు, అలాగే కష్ట కాలంలో మన కోసం పనిచేసిన కార్యకర్తలను ఎప్పటికీ మరువబోమన్నారు. వారికి ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయని ప్రకాష్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత నాయకుల మీద ఉందన్నారు. నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను అంటే అదంతా మీరు పడ్డ కష్టంవల్లనేనన్నారు. అందుకే ఊపిరి ఉన్నంతవరకు మిమ్మల్ని మర్చిపోయే ప్రసక్తి లేదన్నారు. ప్రకాష్ రెడ్డి ఒక మహిళపై మూడుసార్లు ఓడిపోయినఅసమర్థుడన్నారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి, ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి నియోజకవర్గంలో ఎక్కడ కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు. అందుకే 25 వేల ఓట్ల తేడాతో ప్రకాష్ రెడ్డిని ఓడించారన్నారు. నా గెలుపు కోసం పనిచేసిన ఏ ఒక్కరినినేనుమర్చిపోనన్నారు. మనం చేస్తున్న మంచి పనులు చూసి నియోజకవర్గంలో తనకు మనుగడ ఉండదన్న ఉద్దేశంతో ప్రకాష్ రెడ్డి పరిటాల కుటుంబం గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. నాతో పాటు పరిటాల రవి కుమారులైన పరిటాల శ్రీరామ్ సిద్ధార్థ మీద కూడా నిందలు వేస్తున్నారన్నారు. తాము పరిటాల రవి పేరును మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లేందుకే ప్రయత్నం చేస్తున్నామని ఆయన పేరు తగ్గించే ప్రయత్నం ఎక్కడా చేయబోమన్నారు. అలా చేస్తే కాలర్ పట్టుకుని నిలదీసే హక్కు ప్రతి కార్యకర్తకు ఉంటుందన్నారు. నిత్యం పరిటాల కుటుంబాన్ని ఏదో ఒకటి అంటేనే వారికి మనుగడ ఉంటుందని.. అందుకే ప్రకాష్ రెడ్డి ఇలా అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. పార్టీ నాయకులకు కానీ కార్యకర్తలకు కానీ ఏమైనా సమస్యలు ఉంటే మీలో మీరే చర్చించు కోకుండా మా వరకు సమస్య తీసుకొని వస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తా మన్నారు. ఎవరో చెప్పే గాలి మాటలు విని మీరు ఇంకోలా ఆలోచించ వద్దన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు తాము అండగా ఉంటామని... ఊపిరి ఉన్నంతవరకు నాతోపాటు శ్రీరామ్ కూడా మీకోసమే పని చేస్తారని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలు కన్వీనర్లు, సర్పంచులు ఎంపీటీసీలు, క్లస్టర్ ఇన్చార్జులు, అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీరే రాజకీయం చేస్తే ఎలా..?

## - యాడికి పోలీసులకు ఎస్పీ జగదీష్ మందలింపు - సీఐ తీరుపై విలేకరుల ఫిర్యాదు



యాడికి పోలీసుస్టేషన్ పరిశీలనకు వచ్చిన ఎస్పీ జగదీష్




వివరాలు అందించేందుకు సిద్ధంగా ఉన్న సిబ్బంది

**యాడికి(తాడిపత్రి), నవంబరు 13, ప్రభాతవార్త:**

యాడికి పోలీసుల తీరుపై విలేకరులు చేసిన ఫిర్యాదుపై ఎస్పీ జగదీష్ సీరియస్‌గా స్పందించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన ఎఎస్పీ రోహిత్ కుమార్ చౌదరితో కలసి స్థానిక పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దస్త్రాల ను పరిశీలించిన తర్వాత సీఐ తీరుపై మండిపడ్డారు. ఇక్క డ బా ధ్యతలు చేపట్టి ఏడాది దాటినా ఇంకా దస్త్రాలను సక్రమంగా నిర్వ హిం చడం లేదని, పెండింగ్ కేసులు పేరుకు పోయాయని, వాటిని సరిచేసుకో వాలని ఎస్పీ జగదీష్ సీఐ ఈరన్నకు సూచించారు. అనంతరం విలేకరులతో ముచ్చటిస్తూ స్థానిక సమస్యలపై ఆయన ఆరా తీశారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా యాడికి పోలీసు స్టేషన్‌లో 'ప్రె స్ నాట్ అలౌడ్' అనేలా ఇక్కడి అధికారి వ్యవహరిస్తున్నారని, ఫ్రెండ్లీ పోలీ సింగ్ ప్రెస్‌తోనే లేదని విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకొనిపోయారు. పబ్లిక్‌తో కూడా ఇలాగే ఉంటారా అని ఎస్పీ ప్రశ్నించగా ప్రెస్‌తోనే ఇలా ఉంటే పబ్లిక్‌తో ఎలా ఉంటారో మీరే ఊహించు కోవాలని విలేకరులు ఎస్పీకి విశదీకరించారు. ఈ విషయం నిజమేనా అని ఎస్పీ ప్రశ్నించగా అదేమీ లేదని సీఐ నీళ్లు నమ లడంతో నీ ఎదురుగానే చెబుతున్నారు కదా అని అసహనం వ్యక్తం చేశారు. ఏవైనా కథనాలు రాస్తే అధికారి వివరణ తీసుకోవాలనే స్పృహ తమలో లేకుండా చేస్తున్నారని విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకొని పోయారు. అనంత రం సాక్షి విలేకరి తాము ఏదైనా సమాచారం అడిగితే మీరు సాక్షి విలేకరి కాబట్టి 10 గంటల తర్వాత సమా చారమిస్తామంటూ రైటరు ఎగతాళి గా మాట్లాడుతున్నారని ఎస్పీతో పేర్కొన డంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరే రాజకీయం చేస్తే ఎలా అని, మీరు సమాచారం సక్రమంగా ఇస్తే వారు ఉన్న ది ఉన్నట్లు రాస్తారని, లేకుం టే వారికి తోచింది రాస్తే మీరే కడుక్కోవాల్సి వస్తుందని ఎస్పీ సిబ్బం దిని మందలించారు. అనంతరం స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. ఆయన వెంట ఎస్సై వెంకటరమణయ్య, ఏఎస్సై వెంకటేష్, సిబ్బంది ఉన్నారు.

# శతజయంతి ఉత్సవాలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా

## - 10 కోట్లతో పనులు పూర్తి చేశాం జిల్లా ఎస్ ఇ కొమ్ము సంపత్ కుమార్



కొమ్ము సంపత్ కుమార్

**పుట్టపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త**

భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా పనులు పూర్తి చేశామని జిల్లా విద్యుత్ శాఖ అధికారి కొమ్ము సంపత్ కుమార్ తెలియజేశారు. గురువారం ఆయన మాట్లా డుతూ దేశ విదేశాల నుండి అసంఖ్యాకంగా భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి విద్యుత్ అసౌకర్యానికి గురికాకుండా పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి లోతేటి శివకుమార్ ఆదేశాల మేరకు దాదాపు రూ.10 కోట్ల నిధులతో విద్యుత్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రశాంతి నిలయం పట్టణ వాటికతో పాటు, పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పలు ప్రదేశాలలో వివిధ సామర్థ్యాలు కలిగిన 35 నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడంతోపాటు, 5కిలోమీటర్లు మేర పాతకండక్ట ర్ స్థానంలో సామర్థం పెంచి కొత్త కండక్టర్ను అమర్చడం జరిగిందన్నారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో నూతనంగా 50 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా అక్కడక్కడ వేలాడుతున్న వైర్ల దృష్ట్యా 80 కొత్తవిద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. సత్యమ్మ దేవాలయంనుండి గోపురం గేటు వరకు ఎనిమిది మీటర్ల విద్యుత్ స్తంభాల స్థానంలో 11 మీటర్ల ఎత్తైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీంతో రథోత్సవ కార్యక్రమం సాఫీగా జరుపుకోవచ్చు నన్నారు. పుట్టపర్తి రూరల్ పరిధిలోని వెంగళమ్మ చెరువు గ్రామంలో 4.65 కోట్ల తో 33/11కె వి కెపాసిటీ కలిగిన నూతన సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయనతెలియజేశారు. శతజయంతి ఉత్సవాల లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పర్యవేక్షించేందు కు150 మంది అదనపు సిబ్బందిని వివిధ ప్రాంతాల నుండి రప్పించడం జరిగిందన్నారు. శతజయంతి ఉత్సవాలకు ప్రధాని నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు వివిదరాష్ట్రాల ముఖ్య మంత్రులు, కేంద్ర రాష్ట్ర మంత్రులు, విదేశీ ప్రముఖులు రానున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి సమ స్యలు ఉత్పన్నం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 2 నెలల క్రితమే విద్యుత్ శాఖ అధికారులు అహర్నిశలు శ్రమించి పలు అభివృద్ధి పనులు చేపట్టి శతజయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేయడం జరిగిందన్నారు. శత జయంతి ఉత్సవాలకు వారం మునుపే పనులు పూర్తి చేసిన శాఖగా ముందు వరసలో నిలిచారు అనడంతో సం దేహం లేదు. భవిష్యత్తు ప్రణాళిక దృష్ట్యా ప్రశాంతి నిలయం,పుట్టపర్తి మున్సి పాలిటీలలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

# భార్యను వేట కొడవలితో నరికి చంపిన భర్త



భర్త చేతిలో మృతి చెందిన భార్య శాంతి (ఇన్‌సెట్లో) శాంతి (ఫైల్‌ఫోటో)



పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన భర్త ఆంజినేయులు

**బెలుగుప్ప, నవంబర్ 13 ప్రభాతవార్త**

నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న సంఘటన బెలుగుప్ప మండల కేంద్రంలో గురువారం సాయంకాలం నాలుగు గంటల సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..

బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన శాంతితో గుంతకల్లుకు చెందిన వ్యక్తి అంజినేయులు వివాహం చేసుకున్నాడు. వివాహం జరిగిన అప్పటి నుండి భార్య గ్రామమైనటువంటి బెలుగుప్పలో స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. భర్త ఆంజినేయులు లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆంజినేయులు లేనప్పుడు భార్య శాంతి అదే గ్రామానికి చెందిన వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో అప్పుడే డ్రైవింగ్ నుంచి వచ్చిన భర్త ఆంజినేయులు ఆవేశానికి లోనై గురువారం భార్య శాంతిని కొడవలితో దాడి చేయగా భార్య శాంతి (26) అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో భర్త ఆంజినేయులు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు.

సంఘటనా స్థలాన్ని ఉరవకొండ సిఐ మహానంది, బెలుగుప్ప ఎస్ఐ జి.శివ, ట్రైనింగ్ ఎస్సై జి.మహేష్, పోలీసు సిబ్బంది పరిశీలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అతనికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

02ATP27_02ATP27.qxd 13-11-2025 PM 10:21 Page 1



## పొజీషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయండి

కంబదూరు, నవంబర్ 13, ప్రభాతవార్త



తహశీల్దార్ బాలకిషన్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపీ నాయకులు

మండలంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల స్థలాలకు పొజీషన్ సర్టిఫికెట్ త్వరితగతిన మంజూరు చేయాలని గురువారం బిజేపీ మండల కన్వీనర్ కావేటి రాము ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ బాలకిషన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారులంతా ఈనెల 30 వ తేదీ లోపు ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలని బిజేపీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల కన్వీనర్ చక్రవర్తి, సీనియర్ నాయకులు మారెన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి తరలి రండి కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మ సముద్రం నవంబర్ 13 ప్రభాతవార్త



తెదేపా మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు

మండలంలోని క్లస్టర్ ఇంచార్జి లు, యూనిట్ ఇంచార్జి లు,టీడీపీ గ్రామ కమిటీలు, బూత్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంకార్య క్రమానికి అనగా 14 వ తేదీ శుక్ర వారం ఉదయం 08.00 గంటలకు బ్రహ్మసముద్రం మండల పరిధి లోని గ్రామ, వార్డు కమిటీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సభ్యుల ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో నిర్వహించబడు నని కావున కమిటీల్లో చోటు పొందిన ప్రతి ఒక్కరు ఉదయం కళ్యాణదుర్గం ప్రజావేదిక దగ్గరకుచేరుకోవాలని కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పత్రికా ముఖంగా తేలి చేశారు.

## కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్

రాయదుర్గం రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆవుల దట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమం పై ఆశ కార్యకర్తలకు మరియు ఏఎన్ఎం, ఎల్ హెచ్ పి లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినదని, ఈనెల 17వ తారీకు నుండి 30 వ తారీఖు వరకు గ్రామాలలో స్పర్శలేని రాగి రంగు గల మచ్చలు ఉన్న ఎడల అది కుష్టు వ్యాధి కావచ్చు అని ప్రజలకు అవగాహన కల్పిస్తూ అటువంటి వారికి చికిత్స అందజేయుటకు గ్రామాలలో సర్వే నిర్వహించి గుర్తించి వారికి సత్వరమే చికిత్స అందించినచో అంగవైకల్యం నుండి రక్షించుకోవచ్చు అని వైద్యాధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూచించడం జరిగినది. అదేవిధంగా ప్రస్తుత తరుణంలో క్యాన్సర్ విస్తృతంగా వ్యాపిస్తుందని కావున అంటూ వ్యాధులు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కానీ రోగాలను నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్గుర్తించడంలో భాగంగా నోటి క్యాన్సరు, రొమ్ము క్యాన్సరు, గర్భసంచి క్యాన్సరు మొదలగు వాటిని గుర్తించడంలో ఎం ఎల్ హెచ్ పి మరియు ఏఎన్ఎం పాత్రలో ప్రముఖమని అన్నారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యాధిగ్రస్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు పంపి కేసు నిర్ధారణ చేసి వారికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అనంతపురం నందు చికిత్స ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడమైనది. సూపర్వైజర్ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల ఆరోగ్య సంరక్షణ లో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోనూ మరియు స్కూళ్లలో గల రెండు సంవత్సరం ల నుండి 18 సంవత్సరంలో వరకు బాల బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఏవైనా లోపాలు ఉంటే అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించాలని ఈ కార్యక్రమం డిసెంబర్ లోగా పూర్తి చేయాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవ మోహన్ సూపర్వైజర్ సుజాత ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎంస్ ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ప్రమాణస్వీకారానికి తరలిరండి

గుమ్మఘట్ట నవంబర్ 13 ప్రభాతవార్త



టిడిపి మండల కన్వీనర్‌గా కాలవ సన్నన్న

గుమ్మఘట్ట మండలం తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ గా కాలవ సన్నన్న ను నియమించినందున, తెలుగుదేశం పార్టీ నాయకుడు, ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు కి కాలవ సన్నన్న ధన్యవాదములు తెలియజేశారు. నేడు మధ్యాహ్నం 3గంటలకు రాయదుర్గం పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం నుంచి 74ఉడేగోళం మద్దానేశ్వరా దేవాలయం వరకు బైక్‌ర్యాలీ తదుపరి మద్దానేశ్వరా దేవాలయంనందు ప్రమాణ స్వీకారం కు గుమ్మఘట్ట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, మండలం పెద్దలు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయవలసినదిగా ఆయన పిలుపునిచ్చారు.

## నేటినుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

కనగానపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మండల గ్రంథాలయ అధికారి కే.జీ. నాగమణి

నేడు 14వ తేదీ శుక్రవారం నుండి మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనునట్లు మండల గ్రంథాలయ అధికారి కే.జీ. నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రంథాలయ వారోత్సవాలు నేడు శుక్రవారం 14112025,తేదీ నుండి 20112025వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరగనున్నాయని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. వారోత్సవాలలో భాగంగా నేడు శుక్రవారం 14వ తేదీన ప్రారంభం బాలలదినోత్సవం, 15వ పుస్తక ప్రదర్శన, 16వ తేదీన గ్రంథాలయఉద్యమకారులను స్మరించుట 17వ తేదీన కవి సమ్మెళన, 18వ తేదీన పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్, ఆటలు పాటలు పోటీలు, 19వ తేదీన మహిళలు రంగవల్లులు అల్లికలు, ఇందిరా గాంధీ జయంతి 20వ తేదీన డిజిటల్ గ్రంథాలయల పై అవగాహన, చదువు అంటే ఇష్టం వారోత్సవాల ముగింపు కార్య క్రమాలను నిర్వహిస్తామని కావున విద్యార్థులు, పాఠకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మండలం గ్రంథాలయ అధికారి కే.జీ. నాగమణి తెలిపారు.

## హిందూపురంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి

హిందూపురం నవంబర్ 13 ప్రభాతవార్త



తహసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి తదితరులు

హిందూపురం పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్బి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తహసిల్దార్ వెంకటేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి చినమత్తూరు మండలాలకు చెందిన విద్యార్థులు అదేవిధంగా పరిగి,సోమందేపల్లి విద్యార్థులు డిగ్రీచదివేందుకు హిందూపురం వస్తుంటారని ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాల లేకపోవడంతో ప్రైవేటు డిగ్రీకళాశాలలో వేలకువేలు ఫీజులుకట్టి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వంస్పందించి ఇక్కడ డిగ్రీకళాశాలఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి విద్యార్థి సంఘం నాయకులు పవన్ కుమార్, గోపి, భరత్ రెడ్డి, ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ భవనానికి మరమ్మతులు

హిందూపురం టౌన్ నవంబర్ 13 ప్రభాతవార్త



నూతనంగా ఏర్పాటుచేసిన కిటికీలను చూపుతున్న బాబావాలి

హిందూపురం పట్టణంలోని బిసి కళాశాల హాస్టల్ భవనానికి అధికారులు మరమ్మతులు చేపట్టారు. గతంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పోరాటం నిర్వహించగా స్పందించిన అధికారులు ఎట్టకేలకు హాస్టల్ భవనానికి కిటికీలు, మెస్సు, నూతన మరుగుదొడ్లకు ఏర్పాట్లు, హాస్టల్ గది వెనకాల ఉన్న చెత్తని తొలగించినట్లు పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు బాబావల్లి తెలిపారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ అధికారుల స్పందించి విద్యార్థులసమస్యలు పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులకు రాష్ట్ర ఖజానా వెన్ను దన్నుగా నిలుస్తుందా..?

- ఎస్సార్ కన్స్ట్రక్షన్స్ సంస్థకు దేశంలోనే సమర్థతకు, నాణ్యతకు గుర్తింపు సకాలంలో కాలువలు పంపు నిర్మాణాలు పూర్తి అవుతాయా...?
- చెరువులకు నీరు వచ్చే సమయానికి గండ్లు పడిన చెరువులకు మరమ్మత్తులు సాగేనా...? సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్లపల్లి వీరయ్య చౌదరి

కళ్యాణదుర్గం, నవంబర్ 13 ప్రభాతవార్త:



సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్లపల్లి వీరయ్య చౌదరి

ఎస్సార్ కన్స్ట్రక్షన్స్ నిర్మాణ సంస్థ రాయలసీమలోనే కాదు, దేశంలోనే పేరెన్నికగన్న సంస్థ. నిజాయితీకి, సమర్థతకు,నాణ్యతకు ఆసంస్థ పెట్టింది పేరు. అలాంటి సంస్థ కళ్యాణదుర్గం నియోజకవర్గం వరప్రసాదిని అయిన కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కాలువల నిర్మాణ కాంట్రాక్టు తీసుకుందని అయితే కాలువల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయడానికి రాష్ట్ర ఖజానా వెన్నుదన్నుగా నిలుస్తుందా అన్న అనుమానం వ్యక్తం అవుతోందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లపల్లి వీరయ్య చౌదరి తెలిపారు. చిన్న చితుకు పనులను సొంత ఖర్చుతో చేయవచ్చునేమో కానీ వందల కోట్ల పనికి వెంట వెంటనే నిధులు అందితే గాని పనులు ముందుకు సాగవని ప్రజలు అభిప్రాయ పడుతున్నారన్నారు. ఇదిలా ఉంటే చాలా చెరువుల్లో పూడికతో ఉండటంతో పాటు కొన్ని చెరువులకు గండ్లు కూడా పడినాయని ఆయన అభిప్రాయపడ్డారు. కాలువల ద్వారా చెరువులకు నీళ్లు వచ్చే సమయానికి చెరువులు మరమ్మతుకు నోచుకుంటాయో లేదో తెలియదు మరి. ఈ బృహత్తర కార్యక్రమం కుంటుపడితే మన కళ్యాణదుర్గం నియోజకవర్గ జాతకం ఇంతేనని అనుకోవాల్సి ఉంటుందేమోనన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు ఎమ్మెల్యేని నమ్ముకున్నారని మరి పార్టీ పెద్దలు ఆయనకు అండగా నిలుస్తారో లేదో మరి వేచి చూడాలని అభిప్రాయపడ్డారు.

## దుద్దు కుంటా పవన్ పేరు ఎత్తే అర్హత నీకుందా..!!

**పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంటా శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండన ఆగ్రహం వ్యక్తం చేసిన జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్.**

గోరంట్ల నవంబర్ 13 ప్రభాతవార్త



జిల్లా సంయుక్త కార్యదర్శి (ఫైల్ ఫోటో)

పుట్టపర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డి మా పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు నోరుజాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడాలని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఉంటే దీనిని జీర్ణించుకోలేని దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు.వైసీపీ ప్రభుత్వం పవన్ కళ్యాణ్ పై కూటమి పడి ఏడవడం సబబు కాదు అయ్యా దుద్దుకుంట మీరు గత అయిదు సంవత్సరాలనుండి పుట్టపర్తికి ఏమి అభివృద్ధి చేసారో చర్చకు సిద్ధమా మీరు మీఅనుచరులు పుట్టపర్తినిదోచేసారు కూటమి అధికారంలోకి వచ్చాక పుట్టపర్తి లో ఎన్నోఅభివృద్ధి పనులుజరిగాయి జరుగుతున్నాయి ఇకపుట్టపర్తి అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీ శాఖ నుండి 30కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసారు ఇవన్నీ మీకళ్ళకు కనపడలేద మీకు మీ 11మంది ఎమ్మెల్యే లకు దమ్ముంటే అసెంబ్లీ లోకి వెళ్లి మాట్లాడండి అంతేకాని ఇంకోసారి పవన్ కళ్యాణ్ పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే మేము కూడా మీలానే మాట్లాడగలం తస్మాత్ జాగ్రత్త అంటూ హితవు పలికారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

గుంతకల్లు,నవంబర్ 13, ప్రభాతవార్త

పట్టణంలోని ఫెర్టిలైజ్,ఫెర్టిలైజర్,ఫెస్టిసైడ్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారిని లీనా వసుంధర బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.అన్నదాత ఫెర్టిలైజర్ దుకాణంలో రైతులకు ఇచ్చే క్యాష్ మెమో నందు రైతుల సంతకాలు,డీలర్ సంతకం లేనట్లు గుర్తించినట్లు తెలిపారు.భౌతిక నిల్వలు,స్టాక్ రిజిస్టర్ నిల్వలకు తేడాలు గుర్తించి రూ 1.92లక్షల విలువగల ఎరువులను సీజ్ చేసినట్లు తెలిపారు.6ఏ కేసు నమోదు చేసి కలెక్టర్ కి నివేదిక పంపినట్లు పేర్కొన్నారు.అలాగే అనుమతులు లేని,స్టాక్ రిజిస్టర్ లో లేని సుమారు 60లక్షల పురుగుమందుల విక్రయాలను నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు.

## కంపు కొడుతున్న దర్గా హోన్నూరు వీధులు

పట్టించుకునే నాథుడే కరువు!
దోమలకు నిలయంగా మురికి నీరు
తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

బొమ్మనహాల్, నవంబర్ 13 (ప్రభాతవార్త):



కంపు కొడుతున్న మురికి నీరు,



వీధిలో నిల్వ ఉన్న మురికి నీరు,

మండలంలోని దర్గా హోన్నూరు గ్రామంలో పారిశుద్ధం పూర్తిగా అటకెక్కింది. గ్రామంలో ఏ వీధిలో చూసినా వర్షపు నీరు వంరియు మురుగునీరు నిలువ ఉండి తీవ్రమైన దుర్వాసనతో కంపు కొడుతున్నా, వాటిని తొలగించేందుకు పట్టించుకునే నాథుడే కరువయ్యారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి అయిన కనేకల్లు వెళ్లే దారితో పాటు, పలు వీధుల్లో, ముఖ్యంగా బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద మురికి నీరు నిలువ ఉండి దోమలకు నిలయంగా మారింది. దీంతో ప్రజలు విష జ్వరాల భయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్ శుభ్రం చేయిస్తున్నప్పటికీ, కొన్ని వీధుల్లో నివాసం ఉంటున్న ప్రజలు తమ ఇళ్లలోని బట్టలు పిండే నీళ్లు, స్నానం చేసే నీళ్లను నేరుగా వీధుల్లోకి వదులుతుండడంతో ఈ వాసన కంపు మరింత ఎక్కువవుతోంది. బయటి నుంచి గ్రామానికి వచ్చే వారు సైతం "ఇదేం గ్రామం? ఇంత వాసన, ఎక్కడపడితే అక్కడ మురికి నీరు ఉందేంటి?" అని విమర్శిస్తున్నారు. మురికి నీటి కారణంగా వీధుల్లో నడవలేని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రాత్రిపూట వృద్ధులు మరియు వికలాంగులు బయటకు రావాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దర్గా హోన్నూరులో నెలకొన్న ఈ అధ్వాన పరిస్థితిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అధికారులు పారిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. మురుగునీటి నిల్వకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, వీధుల్లో నీరు వదిలే ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మస్జిద్ ఇమామ్‌లు, మోజన్‌ల వేతనాల కొరకు బ్యాంక్ వివరాలు సమర్పించాలి

జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ గౌస్ బాషా

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) నవంబర్ 13 ప్రభాతవార్త:

శ్రీ సత్య సాయి జిల్లాలోని మస్జిద్ మూతవల్లిలు మరియు మేనేజింగ్ కమిటీ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు నుంచి ముఖ్యమైన సూచన జారీ చేయబడిందని శ్రీ సత్య సాయి జిల్లా వఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ ఆడిటర్ గౌస్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఇమామ్‌లు మరియు మోజన్‌లకు గౌరవ వేతనాలు అందుతున్న మస్జిద్‌లు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ లో ఖాతాలు కలిగి ఉన్నట్లయితే, ఆ బ్యాంక్‌లో మార్పులు జరిగిన కొత్త ఖాతా నంబర్ మరియు కొత్త ఐఎఫ్ఎస్సి కోడ్ ను వెంటనే జిల్లా వక్ఫ్ బోర్డు కార్యాలయానికి సమర్పించాల్సిందిగా తెలియజేశారు. ఈ వివరాలను కార్యాలయానికి స్వయంగా ఇవ్వవచ్చు లేదా వాట్సాప్ ద్వారా 9849209229, 9399666475 ఫోన్ నంబర్లకు బ్యాంక్ పాస్‌బుక్ ఫోటో పంపవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో గౌరవ వేతనం చెల్లింపులో ఆటంకాలు కలుగవచ్చని హెచ్చరించారు.

## డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన క్రీడా పోటీలు



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త

కళ్యాణ్ దుర్గం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్ బి క్రీడా పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ఎస్కేయూ రిజిస్టర్ రమేష్ బాబు, క్రీడా బోర్డ్ సెక్రటరీ జెస్సి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ హర్షలతో మాట్లాడుతూ ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన యూనివర్సిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ బాబు మాట్లాడుతూ క్రీడల్లో చురుగ్గా పాల్గొనే వారిలో నాయకత్వ లక్షణాలతో పాటు నైపుణ్యాలు దాగి ఉంటాయని పేర్కొన్నారు. క్రీడలు మానసిక ఆహ్లాదాన్ని కలిగిస్తాయని తెలియజేశారు. ఈ క్రీడలలో ఎస్కేయూ పరిధిలోని డిగ్రీ కళాశాల నుండి ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వివరాలను వెల్లడిస్తామని అధికారులు తెలియజేశారు.

## వడ్డెర కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా నాగరాజు

హిందూపురం నవంబర్ 13 ప్రభాతవార్త



నాగరాజు

శ్రీ సత్యసాయి జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు నాగరాజు ను ఆ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వడ్డెర భాయ్ చారు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ కుమార్ నుంచి గురువారం ఉత్తర్వులువచ్చినట్లు నాగరాజు మీడియాకు తెలిపారు. వడ్డెర కమిటీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## నిరూపయోగంగా పశువుల నీటి తొట్టే

పరిగి నవంబర్ 13(ప్రభాత వార్త):

స్థానిక మండల పరిధి లోని పరిగి నుండి తిరుమల దేవరపల్లి కి వేళ్ళు రహదారి పక్కన మరియు పలు చోట్ల పశువుల నీటి తొట్టే లను నిర్మించిది ప్రస్తుత ప్రభుత్వం సుమారు అంచనా మొత్తం(35,719) పల్లె పండుగ అను పథకం తో ఉపాధి హామీ పనుల కింద నిర్మించారు కానీ ఎందుకో వీటి నిర్వహణ మరిచారు పశువులను మేతకు తీసుకెళ్తే నీటి కుంట్లల్లో కానీ చెక్ డ్యామ్ ల్లో కానీ చెమ్మ నీరు లేని పరిస్థి దాపురించింది రాబోవు వేసవి లో పరిస్థితి దారుణంగా ఉండబోతుంది ఇక నైనా అధికారులు ఈ పశువుల తొట్టే లో నీటి ని నింపి పశువుల దాహర్తి ని తీరుస్తారని రైతులు కోరుకుంటున్నారు.



పశువుల నీటి తొట్టె

## సరైన ప్రచారంలేక వెలవెలబోయిన ప్రత్యేక విద్యుత్ అదాలత్..!

-విద్యుత్ కార్యాలయాల సిబ్బంది, ఎనర్జీ అసిస్టెంట్లు మినహా వినియోగదారులు కరువు
-ఉరవకొండ, కళ్యాణదుర్గం, రూరల్, రాయదుర్గం సబ్ డివిజన్ల నుండి కేవలం 10 పిర్యాదులు



సమస్యలపై అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ఉరవకొండ, నవంబర్ 13 ప్రభాతవార్త



సమస్యలు చెప్పుకునేవారు లేక ఖాళీ కుర్చీలు కనిపిస్తున్న దృశ్యం

సరైన ప్రచారం లేకపోవడంతో సమస్యలు చెప్పుకోవడానికి విద్యుత్ వినియోగదారులెవరూ రాకపోగా గురువారం ఉరవకొండ పట్టణంలోని విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణంలో జరిగిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ వెలవెలబోయింది. ప్రత్యేక విద్యుత్ అదాలత్‌కు ఛైర్‌పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు జి.మధుకుమార్, సాంకేతిక సభ్యులు ఎ.శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యులు డబ్లూ .విజయలక్ష్మి హాజరుకాగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాన్నం 1 గంటవరకు జరిగిన కార్యక్రమంలో కేవలం 10 సమస్యలకు సంబంధించి అధికారులకు వినియోగదారుల నుండి వ్రాత పూర్వక పిర్యాదు మాత్రమే అందడం విశేషం. వినియోగదారుల కోసం ఏర్పాటు చేసిన కుర్చీలు ఖాళీగా దర్శనమివ్వగా కార్యక్రమం అభాసుపాలుకాకుండా చూడటానికిగాను విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుల స్థానంలో తమ కార్యాలయాల సిబ్బంది, లైన్‌మెన్లు, అసిస్టెంట్ లైన్‌మెన్లు, ఎనర్జీ అసిస్టెంట్లను కూర్చోబెట్టడం కనిపించింది. ఉరవకొండ, కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం రూరల్, రాయదుర్గం విద్యుత్ సబ్ డివిజన్ల పరిధిలో ఉరవకొండ, విడపనకల్లు, కణేకల్లు, కళ్యాణదుర్గం, బెలుగుప్ప, శెట్టూరు, కుందుర్పి, బ్రహ్మసముద్రం, కంబదూరు, రాయదుర్గం, గుమ్మగట్ట, బొమ్మనహాల్, డి.హీరేహాల్ మండలాలు ఉండగా వాటి పరిధిలో 60వేల మందికిపైగా విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. అయితే విద్యుత్ ప్రత్యేక అదాలత్ గురించి సరైన ప్రచారం చేయడంలో విద్యుత్‌శాఖ అధికారుల వైఫల్యంతో కార్యక్రమం తూతూమంత్రంగా ముగిసిపోయింది. ఈ కార్యక్రమంలో విడపనకల్లు మండల విద్యుత్ ఏఈ సత్యం సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంటు మగ్గాల ఉత్పత్తులపై తనిఖీలు

11 రకాల చీరలు తయారు చేస్తే మగ్గాలు సీజ్ చేస్తాం

గోరంట్ల నవంబర్ 13 ప్రభాతవార్త



డిజైన్లను తనిఖీ చేస్తున్న అధికారులు

చేనేత పరిశ్రమలో తయారు చేయాల్సిన 11 రకాల చీరల తయారీ డిజైన్ ఉత్పత్తులను మర మగ్గాల్లో తయారు చేస్తున్నారన్న వాటి పై కేంద్ర రాష్ట్ర చేనేత టెక్స్టైల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల బృందం గురువారం గోరంట్ల పట్టణంలోని పలు ప్రాంతాల్లో గల కరెంటు మగ్గాల ఉత్పత్తులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ, శివాలయం కాలనీ తదితర ప్రాంతాల్లో కరెంటు మగ్గాలు తయారు చేస్తున్న చీరల ముడి సరుకును తనిఖీ చేస్తూ పరిశీలించారు. అనంతరం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 11 రకాల చేనేత డిజైన్లను కరెంటు మగ్గాల్లో వాడడానికి వీలులేదని అందులో భాగంగానే జిల్లాలోని ధర్మవరం, ముద్ది రెడ్డిపల్లి, సోమందేపల్లి, గోరంట్ల, లేపాక్షి తదితర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా ధర్మవరంలో నిబంధనలకు విరుద్ధంగా చేనేత డిజైన్లను మర మగ్గాల్లో తయారు ఒక వ్యక్తి కి సంబంధించిన మగ్గాన్ని సీజ్ చేసినట్లు వారు తెలిపారు.

## కష్టపడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యత

కనేకల్లు నవంబర్ 13 ప్రభాతవార్త



మాజీ సీఎంను కలిసిన మండల కన్వీనర్ పాటిల్

వైఎస్సార్సీపీ లో కష్టపడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని పార్టీ పటిష్టత కోసం పని చేయాలని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కణేకల్లు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డితో అన్నారు. తాడేపల్లిలోని జగన్ నివాసంలో గురువారం మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డితోపాటు వైఎస్సార్సీపీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమనలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. జగన్ చాలా సేపు వారితో భేటి అయ్యారు. మండలంలో పార్టీ పరిస్థితి, నాయకుల పనితీరు గురించి చర్చించారు. రాయదుర్గం నియోజకవర్గంలో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నేతృత్వంలో ఖిబాబూ ష్యూరిటీ మోసం గ్యారంటీ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని కన్వీనర్ జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుండి విశేష స్పందన కూడా లభించిందని చెప్పడంతో జగన్ సంతోషం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొంటూ చురుకుగా పని చేయాలని జగన్ సూచించారు. టీడీపీ సర్కారు చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులపై ప్రజల్లో తీసుకెళ్లి జాగృత పరచాలన్నారు. మెడికల్ కాలేజీ ప్రవేటీకరణ కుట్రపై ప్రజలను బాగా చైతన్యం చేయాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగభృతి ఇవ్వకుండా యువతను చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజల్లో తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. ప్రజ సమస్యలపై నిత్యం స్పందించి పోరాటం చేయాలన్నారు. వైఎస్సార్సీపీ కోసం కష్టపడి పని చేసే వారికి అధికారంలో రాగానే గుర్తింపు ఇచ్చి అన్నీ విధాలుగా ఆదుకొంటామన్నారు.

## ఈనెల 15న కొట్టాలపల్లి లో సీతారామ విగ్రహ ప్రతిష్ట

బుక్కపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొట్టాలపల్లి లో ఈనెల 15వ తేదీన సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ పెద్దలు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం 4గంటలకు సీతారామ లక్ష్మణ ఆంజనేయ సమేత విగ్రహాలను ఊరేగింపు చేస్తామన్నారు. శనివారం ఉదయం తొలుత గణపతి పూజ, యజ్ఞము, ధ్వజస్తంభ ప్రతిష్ట, అనంతరం సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని వారు తెలియజేశారు. పూజలు ముగియగానే తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. శనివారం రాత్రి రామస్వామి దేవాలయంలో భజన కార్యక్రమం ఉంటుందని కావున సమీప గ్రామాల ప్రజలతోపాటు పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని రామ కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

03ATP13_03ATP13.qxd 13-11-2025 PM 11:29 Page 1



## ఎస్సీ, ఎస్టీలకు యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) శిక్షణ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి వారి కార్యాలయం అనంతపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత కోసం ఉచిత యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమం, సాధికారత అధికారి కుష్బు కొఠారి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఏర్పాటు చేయబడ్డ డా.బిఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ శిక్షణ కేంద్రాలలో ఉంటుందన్నారు. శిక్షణ కాలం డిసెంబర్ 10 నుంచి 2026 ఏప్రిల్ 10 వరకు ఉంటుందన్నారు. ఈ శిక్షణ కేంద్రాలు గురుకులాల ప్రాతిపదికన నడుపబడును. 340 మంది అభ్యర్థులను ఎంపిక చేయబడుతారు. నవంబర్ 16 నుంచి ప్రారంభమయ్యే ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఇతర వివరాలకు సంబందిత వెబ్‌సైట్ చూడాలని అందులో పేర్కొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలిగా ఎంపిక

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త




ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం

మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ విజయవాడ వారు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలిగా అనంతపురానికి చెందిన, అబుల్ కలాం ఆజాద్ మున్సిపల్ హై స్కూల్‌లో సెకండరీ గ్రేడ్ ఉర్దూ టీచర్‌గా పనిచేస్తున్న పి.మహతాజ్‌ను ఎంపిక చేశారు. ఈ అవార్డును ఈనెల 11న విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి సమక్షంలో ఘనంగా ప్రదానం చేశారు. శిక్షణ రంగంలో ఆమె అందిస్తున్న సేవలను గుర్తించి, ఈ గౌరవం లభించడం పట్ల సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధిహామీ కూలీల సంఖ్య పెంచండి
### - ఎంపిడిఓ భాస్కర్



ఫీల్డ్ అసిస్టెంట్‌కు మెమెంటోను ప్రధానం చేస్తున్న ఎంపిడిఓ భాస్కర్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని, కూలీల సంఖ్య మరింత పెంచాలని ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో మండలంలో అమలు అవుతున్న ఉపాధిహామీ పనులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో ఉపాధిహామీ కూలీలను వంద శాతం ఇకెవైసి పూర్తి చేసినందుకుగాను గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్‌నాయక్‌ను ఎంపిడిఓ శాలువాతో సత్కరించి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ భాగ్యలక్ష్మి, ఈసి దామోదర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తిక మాసం సందర్భంగా సీతారామ లక్ష్మణులు ప్రత్యేక పూజలు



కార్తిక మాసం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో సీతారామ లక్ష్మణులు



కార్తిక దీపాలను వెలిగిస్తున్న మహిళలు

శింగనమల, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ ఆత్మారామ దేవాలయంలో గురువారం కార్తిక మాసం సందర్భంగా సీతారామ లక్ష్మణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామ లక్ష్మణులకు ప్రత్యేక అలంకరణ చేసి కార్తిక దీపోత్సవం నిర్వహించారు. మెండెం అనిల్‌కుమార్, మెండెం చంద్రిక, మెండెం మధు, మెండెం వినిత కుటుంబ సభ్యులు పూజలను అర్చకులు లక్ష్మణరావు నిర్వహించారు.

## కొత్త అకౌంట్ నెంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ నెంబర్లను అందజేయండి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లా మస్జీద్ ముతవల్లిలకు, మేనేజింగ్ కమిటీల యెమెన్ ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనం అందుకుంటున్న మస్జీద్ బ్యాంక్ అకౌంట్ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో ఉన్నచో వెంటనే మీ మస్జీద్ యొక్క కొత్త ఎకౌంట్ నెంబర్, కొత్త ఐఎఫ్ఎస్‌సి కోడ్(అదే బ్యాంక్‌లో మార్చబడిన మీ కొత్త ఎకౌంట్ నెంబర్ కొత్త ఐఎఫ్ఎస్‌సి నెంబర్) జిల్లా వక్ఫ్ బోర్డు ఆఫీసులో సమర్పించి (ఇందులో కనబర్చిన ఫోన్ నెంబర్లకు వాట్సాప్ ద్వారా కూడా బ్యాంకు పాత బుక్ పంపగలరు) గౌరవ వేతనం అందుకోవడంలో ఆటంకం కలుగకుండా చూసుకోగలరని తెలియజేశారు. మీకు ఏవైనా సందేహాలు ఉన్నచో క్రింద ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయాలని పి.గౌస్‌మొహిద్దీన్ 9849209229, ఎస్.రహీమ్ హుస్సైన్ 9966647586లో సంప్రదించాలని సూచించారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

పామిడి, నవంబర్ 13 ప్రభాతవార్త



కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుధాకర్.

ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ ఆద్వర్యంలో గురువారం పట్టణంలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఎలా సంక్రమిస్తుంది.. నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. వైద్యసేవ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈనెల 17వ తేది నుండి 30వ తేది వరకు ఇంటింటా సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. స్పర్శలేని, మచ్చలు, రాగి రంగు మచ్చలు, కనురెప్పలు రాలిపోవటం, కాళ్ళకు చెప్పులు జారిపోవటం, చేతులతో వస్తువులను గట్టిగా పట్టుకోలేకపోతుండటం వంటి లక్షణాలు ఉన్నటువంటి వారిని గుర్తించి పిహెచ్‌సికి రెఫర్ చేయాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్ ఉదయార్క్, డిపిఎంఒ రామచంద్ర, సూపర్‌వైజర్లు శ్రీరామ్‌రెడ్డి, సుధాకర్, సూర్యకళ, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

## 14న గ్రంథాలయ వారోత్సవాలు
### - గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి వెల్లడి

పామిడి, నవంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక గ్రంథాలయంలో ఈనెల 14వ తేది నుండి 20వ తేది వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ అధికారిణి వెంకటలక్ష్మి నేడొక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించి బాలల దినోత్సవాన్ని జరపటం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకునుట, 17న కవులు రచయతల గురించి చర్చావేదదిక, 18న విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు, 19న మహిళా సాధికారిత, ఇందిరాగాంధీ వర్ధంతి, 20న అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంతో గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు వేడుకలు జరుగుతాయని తెలియజేశారు.

# శివపురం పెద్దమ్మ హుండీ లెక్కింపు వాయిదా



హుండీ లెక్కింపును అడ్డుకుంటున్నవారితో మాట్లాడుతున్న పోలీసులు




సమావేశంలో మాట్లాడుతున్న దేవాదాయ శాఖ అధికారులు

శింగనమల, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివపురం పెద్దమ్మ తల్లి ఆలయంలో గురువారం జరగాల్సిన హుండీ, నగదు లెక్కింపు కార్యక్రమం వాయిదా పడింది. ఆలయ అర్చకులు ఈ ఆలయంపై హక్కు మాకే ఉందని, ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌కు ఎటువంటి సంబంధం లేదని, పోలీసులతో వాగ్వివాదం చేశారు. దీంతో హుండీ లెక్కింపు వాయిదా వేశారు. ఇటువంటి చర్యలతో దేవాలయం అభివృద్ధికి ఆటంకం : జిల్లా దేవాదాయ శాఖ ఈఓ రంగస్వామి నాయుడు గురువారం జరగాల్సిన శివపురం పెద్దమ్మతల్లి ఆలయం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు అడ్డుకున్నారని గతంలో ఆలయంపై డిపార్ట్‌మెంట్‌కు ఎలాంటి సంబంధం లేదని హై కోర్టులో 2022లో కేసు ఫైల్ చేసి యున్నారన్నారు. కానీ కోర్టు నుంచి ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. ఆలయ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి వచ్చిన తర్వాత ఆలయ బాగోగులు, డిపార్ట్‌మెంట్ వారు చూస్తున్నారని, వచ్చిన ఆదాయం మొత్తం అమ్మవారి పేరు మీద బ్యాంకు అకౌంట్‌లో జమా చేయడం జరుగు తోందన్నారు. ఆలయంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం, స్నానపు గదులు, బాత్ రూమ్‌లు కట్టుటకు రూ.7.50 లక్షలు మంజూరు అయ్యాయని, టెండర్లు కూడా పిలవడం జరిగిందన్నారు. అలాగే దేవాలయం పునర్నిర్మాణం కొరకు 75 లక్షలు మంజూరు అయ్యాయని, అర్చకులు, వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి అడ్డుతగలడం వల్ల దేవాలయం అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ పరిధిలోకి ఈ ఆలయం తీసుకుని మూడు సంవత్సరాలు అవుతోంది. అనతి కాలంలోనే ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం, దేవాదాయ శాఖ కృషి చేయడంలో ముందుందన్నారు. హై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు నడుచుకుంటూ ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో గ్రామ ప్రజల సహకారంతో ముందుంటామని తెలిపారు. త్వరలో నేహుండీ లెక్కింపు తేదిని ప్రకటిసా_మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ ఈఓ బాబు, రామాంజినేయులు, విజయ్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య, నాగేంద్రుడు, తనిఖీ అధికారి వన్నూరుస్వామి, ఆలయ ఈఓ రంగస్వామి నాయుడు, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనాన్ని జయప్రదం చేయండి
### - ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్




సమావేశంలో మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం నేతలు

శింగనమల, నవంబర్ 13 ప్రభాతవార్త

ఈ నెల 18, 19 తేదీలలో కర్నూలు జిల్లా ఆధోనిలో జరిగే పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏపి రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిపిఐ కాలనీలో ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పత్తి పంట రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో 4,45,219 హెక్టార్లలో సాగు చేశారని, అరకొర పదును నకిలీ విత్తనాల సమస్య పురుగు మందుల కొరత, తెల్లదోమ వల్ల పత్తి రైతుల ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని, కావున ప్రభుత్వం వారిని ఆదు కునేందుకు ముందుకు రావాలని రెండు రోజులపాటు ఆధోనిలో పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో రైతులు తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ పత్రికా సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ సంఘం అధ్యక్షులు మధు యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు చేనేత మధు, చికెన్ భాషా, రైతు సంఘం మండల అధ్యక్షులు భయన్న, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, రవిరెడ్డి, నాగభయన్న, పెద్దిరాజు, బాషా తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ కొరకు ఈ పంట ఖరీఫ్ 2025 ముసాయిదా జాబితాను ప్రదర్శించడం



జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఖరీఫ్ 2025 కి సంభందించి రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఆదేశాల మేరకు 100 అన్ని సర్వే నంబర్స్ సంభందించి పంట ల సాగు మరియు బీడు భూములను ఈ క్రాప్ యందు నమోదు చెయ్యాలనే ఆలోచనలతో నవంబర్ 13వ తేదీ వరకు గడువు పెంచి ఈ క్రాప్ నమోదు చేయడం జరిగింది. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, రెవిన్యూ శాఖ మరియు ఏఎస్ఓల ద్వారా సూపర్ చెక్ లు ఈ నెల 13వ తేదీ వరకు చేయడం జరిగింది. ఖరీఫ్ 2025 కి సంభందించి మన జిల్లాలో ఇప్పటివరకు 100 సర్వే లో భాగంగా 9,67,081 సర్వే నెంబర్లకు గాను 8,37,705 సర్వే నంబర్లు ను సర్వే చేయడం జరిగింది. మిగలిన 1,29,376 ను సర్వే చేసి ఆర్ ఎస్ కె సిబ్బంది లాగిన్ యందు బీడు భూములు, వ్యవసాయేతర భూములు గా గుర్తించి మార్కింగ్ విధానంలో మార్క్ చేయడం జరిగింది. దీనికి సంబందించి 19,01,538 ఎకరాల విస్తీర్ణం న్ని నమోదు చేయడం జరిగింది. ఇందులో వ్యవసాయ పంటలు 8,64,137 ఎకరాలు ఉద్యానవన పంటలు 3,14,885 ఎకరాలు, సెరికల్చర్ 1,281 ఎకరాలు బీడు భూములు మరియు వ్యవసాయేతర భూములు 7,21,234 ఎకరాల యందు నమోదు చేయడం జరిగినది. జిల్లాలలో అన్ని గ్రామాలలో ఈ క్రాప్ నమోదు చేసిన రైతుల యొక్క ముసాయిదా జాబితాను పెట్టడం జరుగుతుంది. సామాజిక తనిఖీ లో భాగంగా జిల్లాలలోని అన్ని గ్రామాల లో ఈ ముసాయిదా జాబితాను 14.11.2025 నుంచి 17.11.2025 వరకు సామాజిక తనిఖీల కోసం ప్రదర్శించడం జరుగుతుంది. మరియు గ్రామ సభలు కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ గ్రామ సభలలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ఈ జాబితాలో ఉన్నటువంటి రైతుల పేర్లు చదివి వినిపించడం జరుగుతుంది. కావున రైతు సోదరులు మీ గ్రామంలో సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శించిన ముసాయిదా జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఏమైనా ఉంటే మీ రైతు సేవా కేంద్రంలో ఉన్నటువంటి ఎంపీఓ లను సంప్రదించి, మీ అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియ జేయవలసిందిగా కోరుచున్నాము. ఖరీఫ్ 2025 సీజన్ క్రాప్ సవరణ కోసం ఇది చివరి అవకాశం, తుది జాబితా ప్రదర్శన తర్వాత ఎటువంటి మార్పులు మరియు చేర్పులు చేయబడవని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ చెప్పారు.

# గాలివేటి శ్రీరాములు నాయుడుకి ఎమ్మెల్యే పరిటాల సునీత నివాళి
### - చిన్న యల్లంపల్లి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శ



గాలివేటి శ్రీరాములు నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, నవంబర్ 13 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు, స్థానిక శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ గారికి సన్నిహితులు, పరిటాల కుటుంబ శ్రేయోభిలాషి గాలివేటి కృష్ణమోహన్ నాయుడు తండ్రి గారైన గాలివేటి శ్రీరాములు నాయుడు చిత్ర పటానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా నివాళులర్పించారు. గత వారంలో శ్రీరాములు నాయుడు మరణించగా గురువారం ఎమ్మెల్యే సునీత చిన్న యల్లంపల్లి గ్రామానికి వెళ్లారు. గాలివేటి శ్రీరాములు నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణమోహన్ నాయుడుతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీరాములు నాయుడు కుటుంబంతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసు కున్నారు. తెలుగుదేశం పార్టీకి ఎన్నో సేవలు అందించారని పరిటాల రవికి వారు ఎంతో ఆప్తులుగా ఉండేవారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. వారి కుటుంబానికి స్థానిక శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్‌తో పాటు తాము కూడా అండగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక



విద్యుత్ ఏఈ మహమ్మద్ గౌస్

కూడేరు, నవంబర్ 13 ప్రభాతవార్త

కూడేరు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం విద్యుత్ ఏఈ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్ పర్సన్ శ్రీనివాస్ ఆంజనేయ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యుత్ వినియోగదారులు తమ యొక్క సమస్యలను లిఖితపూర్వక కూడా ఈ చిరునామాకు చైర్ పర్సన్ సిజిఆర్ఎఫ్ ఏపీఎస్పీడీసీఎల్ 19/13/65 శ్రీనివాసపురం విద్యుత్ నిలయం తిరుచానూరు రోడ్డు తిరుపతి అడ్రస్‌కు తెలపవచ్చు అని తెలిపారు. వినియోగదారుల విద్యుత్ సమస్యలు ఫ్యూజ్ పోవుట, విద్యుత్ తీగల మరమ్మతులు ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులు లేదా కాలిపోయిన వాటి స్థానములో మరమ్మత్తు చేయబడిన అమర్చుట. విద్యుత్ సరఫరా నిలిపివేతకు కాలపరిమితి. విద్యుత్తు వోల్టేజ్ హెచ్చు తగ్గులు సబ్ స్టేషన్ నిర్మాణము. విద్యుత్ మీటర్లలో లోపాలకు సంబందించిన విషయాలు కొత్త విద్యుత్ సర్వీసులు, అదనపు లోడు మంజూరు యజమాని పేరు, క్యాటగిరి, ఇతర మార్పిడి అంశాలు విద్యుత్ వినియోగదారుల బిల్లులలో లోపాలు సరిచేయట. బిల్లుల చెల్లింపు తరువాత విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ కాలపరిమితి అంశాలు. పైన ఉదహరించినవి కాకుండా, విద్యుత్ చౌర్యమునకు సంబంధించిన సమస్యలు, సాధ విద్యుత్ సరఫరా నిలిపివేత పవర్ గ్రిడ్, గ్రిడ్ ఆదేశాలకు లోబడి) మినహా ఏ సమస్యలైనను ఫోరం అంగీకరించెదరు. ఏ విధముగానైనా ఫోరం వారికి తెలియజేయాలి అని తెలిపారు. సంబంధిత విద్యుత్ అధికారికి సమస్య తెలియజేసి ఫిర్యాదుకు రసీదు పొందవలెను. సమస్య పరిష్కారం కానిచో ఫోరం వారికి లిఖిత పూర్వకంగా తగిన ఆధారములతో తెలియ జేయవచ్చును ఫిర్యాదును తెలుగు కాని ఆంగ్లములో కాని సమర్పించవలెను. విద్యుత్ వినియోగదారుల తమ సమస్యల పరిష్కారం ఆన్లైన్ ద్వారా సిజిఆర్ఎఫ్కు ఫిర్యాదు చేసుకొనవచ్చును. ఫోరంలో ఫిర్యాదు చేయుటకు ఏ విధమైన ఫీజులు కాని లాయరు ఖర్చులు కాని లేవు. చేసి సంబంధిత అధికారులను సంజాయిషి కోరెదరు తగు వ్యక్తిగత విచారణ కోరినట్లయితే ఫోరంవారు వినియోగదారుని, విద్యుత్ పిలిపించి విచారించెదరు అవసరమైన యెడల క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేసి న్యాయాలను నిర్ణయించేదరు ఫిర్యాదుల విచారణ వీడియో కన్ఫరెన్స్ ద్వారా చేసుకొనుటకు కమీషన్ వారు అనుమతిని ఇచ్చియున్నారు అని తెలిపారు. వినియోగదారుని సమస్యను ఫోరం వారు పరిశీలించి నిర్ణీతకాల వ్యవధి అనగా 60 రోజుల లోపల పరిష్కారం చేయబడునని తెలిపారు.

# కార్యకర్తల మద్దతు, ప్రజాబలం ఉన్నవారికి మండల కన్వీనర్ పదవులు
### - నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

శింగనమల, నవంబర్ 13 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ల నియామకంపై జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే బండారుశ్రావణిశ్రీ, నియోజకవర్గ నాయకులు ఆలం నరసానాయుడు, ఎడిసిసి బ్యాంక్ చైర్మెన్ ముంటిమడుగు కేశవరెడ్డితో కలిసి అనంతపురం నగరంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మండల కన్వీనర్ ఎన్నిక సమయంలో కార్యకర్తల మద్దతు ఎవరికి ఉంది అనే విషయాలు ఎన్నిక పరిశీలకుల నుంచి తెలుసుకున్నారు. కార్యకర్తల మద్దతు, సమర్థత ఆధారంగా గార్లదిన్నె, నార్పల, ఎల్లనూరు మండలాలకు మండల కన్వీనర్ల పేర్లు ఖరారు చేశారు. బుక్కరాయసముద్రం, శింగనమల, పుట్లూరు మండలాలకు కన్వీనర్ల నియామకం కోసం మరోసారి కార్యకర్తల అభిప్రాయం తెలుసుకోవాలని నిర్ణయించారు. అయితే కార్యకర్తలకు చరవాణిలో మెసేజ్‌ల ద్వారా అభిప్రాయ సేకరణ చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. అతి త్వరలోనే ఆరు మండలాలకు తెలుగుదేశం పార్టీ నూతన మండల కన్వీనర్లను నియమిస్తామని రాంగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# అనుమతి తో మట్టి రవాణా చేస్తే హర్షిస్తాం అక్రమ తరలింపు అయితే చర్యలు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

బుక్కరాయసముద్రం నవంబర్ 13 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలో అనుమతి తో మట్టి రవాణా చేస్తే హర్షిస్తాం అక్రమ తరలింపు అయితే చట్టపరమైయిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. ఈ సందర్బంగ గురువారం విలేకర్లతో మాట్లడుతూ మండలంలో కొండలు గుట్టలు ఇతర ప్రాంతాల నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా మట్టిని తవ్వడం రవాణా చేయడం చట్టపరంగా నేరం, ఈ నేపథ్యంలో పోలీసులు రెవెన్యూ అధికారులు అక్రమ మట్టి రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనింగ్, జియాలజీ శాఖ నుండి అనుమతులు పోంది రాయల్టీ చెల్లించి లీజు గల భూముల్లో మట్టిని తవ్వి రవాణా చేస్తే ఎటువంటి అభ్యంతరం ఉండదన్నారు. ప్రభుత్వ నిభంధనలను పాటించి చట్టబద్ధంగా మైనింగ్ జియాలజీ శాఖ అనుమతులతో మాత్రమే మట్టి రవాణాచేయాలని ట్రాక్టర్ యజమానులకు తెలిజేస్తున్నాం, కూటమి ప్రభుత్వం నికి నియమ నిబంధనలు ఉన్నాయి వాటికి కట్టుబడి పనిచేస్తామన్నారు.

## నేటి నుంచి గ్రంధాలయ వారోత్సవాలు
### - అరకొర నిధులు తోనే



గ్రంథాలయ వారోత్స వాలపోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

ఈనెల 14వ తేదీ నుండి 21 వ తేదీ వరకు 58వ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ ఇన్చార్జి చైర్పర్సన్ శివ్ నారాయణ శర్మ, జిల్లా కార్యదర్శి పి.రమ తెలిపారు. గురువారం వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలను మన దేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవంగా సందర్భంగా నిర్వహిస్తున్నామన్నారు. మొదటిరోజు ఉదయం 10:30 గంటలకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తామని, 15న పుస్తక ప్రదర్శన, పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమకారులు (డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, శ్రీ పాతూరి నాగభూషణం, శ్రీ అయ్యంకి వెంకటరమయ్య, శ్రీ గడిచేర్ల హరిసర్వోత్తమారావు)లను స్మరించుట, 17న కవిసమ్మేళనాలు, సెమినారులు, రచయితల సందేశాలు, 18న పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రాలేఖనము, వకృత్వ పోటీలు, 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం, ముగ్గుల పోటీలు, 20న ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల చేత విజేత లకు బహుమతుల ప్రధానం చేస్తామన్నారు.

**అరకొర నిధులతోనే :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో వారం రోజులపాటు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడానికి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రూ.35 వేలు, మూడు గ్రేడ్-1 గ్రంథాలయాలకు రూ.15 వేలు చొప్పున, ఎనిమిది గ్రేడు 2 గ్రంథాలయాలకు రూ.11 వేలు చొప్పున, 58 గ్రేడ్ 3 గ్రంథాలయాలకు రూ.8 వేలు చొప్పున మొత్తం రూ. 6.32 లక్షలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ అరకొర నిధులతో వారం రోజులు పాటు వారోత్సవాలు నిర్వహించడం కష్టమని, నిధులు పెంచాలని ఉన్నతాధికారులను కోరినప్పటికీ కూడా ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ప్రతి ఏడాది మాదిరిగానే అరకొర నిధులను కేటాయించారు. ఈ నిధులతో ఏ విధంగా వారోత్సవాలు నిర్వహించాలో అర్థం కాక లైబ్రేరియన్‌లు ఆవేదన చెందుతున్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునివ్వాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

నేడు పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డితో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని, ఇప్పటికే కాంపిటీషన్ ఎగ్జామ్ రాసి సెలెక్ట్ అయ్యి ఉన్నందున టెట్ పూర్తిగా మినహాయించాలని, అవసరమైతే విద్యాహక్కు చట్టంలో ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయించాలనే చట్టం తేవాలని, సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెట్ మినహాయించాలని రివ్యూ పిటిషన్ వేయాలని, అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్స్, లాంగ్వేజెస్ పోస్టులను అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరడమైనది. దీనిపైన ఎమ్మెల్సీ స్పందిస్తూ ఖచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం చేయగలనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.రమణారెడ్డి, రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, జిల్లా నాయకులు శివయ్య చారి, కృష్ణమోహన్, చంద్రశేఖర్ స్వామి, మల్లికార్జున, సుధాకర్, మురళీకృష్ణ, శ్రీరాములు, నరసింహులు, బి.మల్లికార్జున, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల జట్లకు పలువురు ఎంపిక - డిఎస్‌డిఓ మంజుల

అనంతపురం సిటీ, నవంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయిలో జరగనున్న సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల పోటీలకు వివిధ విభాగాలలో పలువురు ఉద్యోగులు ఎంపికైనట్లు డిఎస్‌డిఓ మంజుల పేర్కొన్నారు. ఏపి క్రీడా ప్రాదికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం ఇండియా సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా కారుల ఎంపికలు గురువారం నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. వివిధ విభాగాలకు సంబంధించి 119 మంది ఉద్యోగులు క్రీడా పోటీలలో పాల్గొనగా ఇందులో 100 మంది రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19 నుంచి 22 వరకు ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన క్రీడా కారులను ఆమె అభినందించారు.

## శ్రీధర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్

అనంతపురం వైద్యం నవంబర్ 13 ప్రభాతవా పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. రాష్ట్రమంతా మెచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలనను విమర్శించే స్థాయి నీకు లేదు. ప్రజల్లో చరిష్మా లేదని.. పవన్ కళ్యాణ్ను విమర్శిస్తే వార్తల్లో నానచ్చన్న చీప్ ట్రిక్ తో ఇంకోసారి ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులు అందరికీ పంపిణీ చేశామన్నారు. పి పి పి విధానం ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే.. పేదలకు నాణ్యమైన వైద్యం అందితే ఇక రాష్ట్రంలో మనుగడ ఉండదన్న ఉద్దేశంతోనే వైసిపి నానా యాగి చేస్తుందన్నారు. పవన్ కళ్యాణ్ పై ఎవరైనా సరే అనవసర వ్యాఖ్యలు చేస్తే జనసైనికుల ఆగ్రహానికి గురికావాల్సింది వస్తుందని వరుణ్ హెచ్చరించారు.

## నీటివసతి ఉన్న ప్రతి రైతుకు డ్రిఫ్ స్ప్రింక్లర్ అందిస్తాం పి.డి రఘునాథ్‌రెడ్డి



సమావేశంలో మాట్లడుతున్న అధికారులు

బుక్కరాయసముద్రం నవంబర్ 13 ప్రభాతవార్త

నీటివసతి ఉన్న ప్రతి రైతుకు డ్రిఫ్ స్ప్రింక్లర్ సబ్సీడిలతో అందిస్తామని జిల్లా సూక్ష్మనీటి పారుదలశాఖ ప్రాజెక్ట డ్రైరెక్టర్ రఘునాథరెడ్డి అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శింగనమల, బుక్కరాయసముద్రం మండలాల పరిదిలోని రైతు సేవా కేంద్రం పిబ్బంది, డ్రిఫ్ కంపెనీ ప్రతినిధులకు, ఉద్యాన శాఖ అధికారి రెడ్డిపల్లి శైలజ వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ డ్రిఫ్‌కోసం నమోదు చేసుకున్న ప్రతి రైతులను క్షేత్రస్థాయిలో ప్రిలిమినరీ సందర్శించి నాన్ సబ్సిడి అమౌంట్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాల న్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సీడీ, 10 ఎకరాలలోపు భూమి ఉన్న ప్రతి రైతుకు 90శాతం ఆ పైన ఉన్న రైతులకు 50 శాతం సబ్సిడి ద్వారా డ్రిఫ్ అందించడం జరుగుతుందన్నారు. మైక్రో ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో డ్రిప్పు రిజిస్ట్రేషన్ యొక్క ప్రొసీజర్ క్షేత్ర స్థాయిలో పాటించవలసిన నియమాలు గురించి తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయాధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి మాట్లడుతూ పంట నమోదుప్రక్రియ పూర్తియనందువలన ఈ పంట నమోదు చేసుకున్న రైతుల యొక్క వివరాలను సోషల్ ఆడిట్ ద్వారా కూడ తెలియ పరచాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఏపీ ఎంఐపీ ఇంజనీర్ శంకర్‌రెడ్డి, ఎంఐఏఓలు శ్రీరాములు, హరిత, బుక్కరాయసముద్రం మండల ఉద్యానశాఖ అధికారి శైలజ, రైతు సేవాక్రేంద్రం సిబ్బంది, డ్రిఫన కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజా దర్బార్

కదిరి, నవంబర్ 13 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలో 11, 13, 14, 15, 16, 17 వార్డులకు సంబంధించి ప్రజా సమస్యలపై శుక్రవారం ఉదయం 9 గంటలకు నిజాంవలి కాలనీలోని సచివాలయంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజాదర్బార్‌లో వార్డుల్లో నెలకొన్న సమస్యలు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను లిఖిత పూర్వక దరఖాస్తు రూపంలో ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్, ఆధారాలు నమోదు, జత చేసి ప్రజా దర్బార్‌లో సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

04ATP13_04ATP13.qxd 13-11-2025 PM 10:59 Page 1



# పేదల వైద్యానికి పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

## పేదల ఆరోగ్యం గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, నవంబర్ 13 ప్రభాతవార్త

పేదల వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపేట వేస్తున్నారని, జగన్ మోహన్ రెడ్డికి అధికార ధ్యాస తప్ప ప్రజా సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవని మందు తాపి రోడ్లపై పంపి వైసిపి నేతలు ధర్నాలు చేసుకున్న పరిస్థితి నెలకొందని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం పట్టణంలోని రోడ్ల భవనాల అతిథి గృహంలో నియోజకవర్గంలోని 41 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి క్రింద విడుదల చేసిన రూ.46లక్షల చెక్కులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వైసిపి నేతలు పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తే మాకు మంచిదే.. మీరు చేసిన తప్పుడు విధానాలను ప్రశ్నించవచ్చునని తెలిపారు. సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం హామీలు ఏమయ్యాయో తెలపాలన్నారు. వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. మీరు కూడా ఫ్రీ బస్సులో ప్రయాణించవచ్చునని అంతేగాని అబద్ధాలు పదేపదే చెప్తే నిజాలు కావు అన్నారు. ప్రజలు విజ్ఞతగా ఆలోచించి 11 సీట్లకే మిమ్మల్ని పరిమితం చేసిన మీలో మార్పు రాలేదన్నారు. పేదల ఆరోగ్యం గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదన్నారు. సమాజ హితం కోసం పని చేస్తున్నామని గతంలో మీరు ఎన్ని చెరువులకు నీళ్లు ఇచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. ఎవర్ని చంపడానికి మీకు అధికారం ఇవ్వాలి ఇంకా ఎవరినైనా టార్గెట్ చేశారా చంపేసి ఎన్నికల్లో సానుభూతి పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నార అని సూటిగా ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఆలోచన చేస్తున్నామని అందుకు తగ్గ అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. మీరు చేసిన ఆకృత్యాలు ప్రజలు మర్చిపోలేదని కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం షాపుల వద్ద క్యూలో నిలబెట్టిన దౌర్భాగ్యం వైసిపిది అని విమర్శించారు. మీ ఆకృతా ్యల ను గుర్తించుకుంటే నిద్రలో కూడా ప్రజలు ఉలిక్కి పడతారన్నారు. పిపి కిట్లు అడిగినందుకు వైద్యులను చంపేసిన చరిత్ర మీదని తీవ్ర స్థాయిలో ఆరోపించా రు. అక్రమ మద్యం వ్యాపారం ప్రజల జీవితాలతో చలగాటం ఆడుకున్నారన్నారు. మీరు చేసిన తప్పులు ప్రశ్నిస్తే శవాలుగా మార్చిన చరిత్ర మీదని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. పిపిపి విధానం వల్ల 10 మెడికల్ సీట్లు పెరుగుతాయన్న విషయం గుర్తుంచుకోవాలని హితువు పలికారు. గడిచిన 15 నెలల కాలంలో రూ.రెండు కోట్ల 24 లక్షలు సీఎంఆర్ చెక్కులను అందజేశామన్నారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏమాత్రం వైద్య రంగాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలను నిర్వర్తించలేక పోయారని ప్రస్తుతం జగన్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముం దుకు వెళ్తున్నామని తెలిపారు. ఇప్పటి కైనా వైసీపీ నేతలు చెత్త ఆలోచనలు, చెత్త మాటలు మానుకోవాలని ఎమ్మె ల్యే హితువు పలికారు. పెద్ద మొత్తంలో సీఎం సహాయ నిధి నిధులను విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయు డు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.


ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు లను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే కందికుంట

# అంకిత భావంతో విధులు నిర్వర్తించండి

## - నూతన ఎంపిడిఓలకు సూచించిన జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, నవంబర్ 13 ప్రభాతవార్త

అంకిత భావంతో విధులు నిర్వర్తించి జిల్లా పరిషత్‌కు మంచి పేరు తీసుకురావాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ సూచించారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న 10 మందికి ఎంపిడిఓలుగా పదోన్నతులు కల్పిస్తూ గురువారం ఉత్తర్వులను అందించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా పదోన్నతులు పొందిన ఎంపిడిఓలకు స్థానాలను కేటాయిస్తూ ఉత్తర్వులను అందించారు. ఎంపిడిఓలుగా పదోన్నతులు పొందిన వెంకటాచలపతికి కనగానపల్లి గంగాధర్‌కు అగళి, రత్నాభాయికి పెద్ద పప్పూరు, రామ్‌కుమార్‌కు తనకల్లు, రామకృష్ణకు గాండ్లపెంట, హరికృష్ణ బాలాజీకి చిలమత్తూరు, దేవదాసుకు గుంతకల్లు, రాధకృష్ణకు విడపనకల్లు, దామోదరమ్మకు హిందూపురం, అశోక్ కుమార్‌రెడ్డికి నల్లచెరువు ఎంపిడిఓలుగా నియమించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. తమ పాలక వర్గం హయాంలో అటెండర్ స్థాయి నుంచి ఎంపిడిఓ స్థాయి వరకు గతంలో ఎన్నడూ లేని విధంగా పదోన్నతులు కల్పించడం ఆనందంగా ఉందన్నారు. దశాబ్దా లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ప్రక్రియకు తమ పాలక వర్గ హయా ంలోనే పదోన్నతులు కల్పించడం శుభ పరిణామం అన్నారు. మీమీ స్థానాలను ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో జడ్పి సిఇఓ శివశంకర్‌తోపాటు జడ్పి ఏఓలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పదోన్నతుల ఉత్తర్వులను అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

# చివరి ఆయకట్టు వరకూ నీరు అందిస్తాం 40సంవత్సరాల రైతుల కళకు సాకారం

## గత ప్రభుత్వం కాలువల్లో పూడికతీత తీయలేదు - సాగునీటి గురించి వ్యాక్యానిస్తున్న వైసిపి నేతలకు ఎమ్మెల్యే హితవు - సుబ్బారాయసాగర్ నుండి నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


: గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే


జల హారతి ఇస్తున్న ఎమ్మెల్యే

పుట్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త

పుట్లూరు మండలంలోని చివరి ఆయకట్టు వరకూ వున్న పుట్లూరు, కోమటికుంట్ల,జీసి పల్లి చెరువులతో పాటు ఎల్లనూరు మండలం బొప్పేపల్లి చెరువుకు నీరు అందించి రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే నాకోరిక అని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మండలంలోని సుబ్బారాయ సాగర్ నుండి నీటి విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా మండల రైతులు, కూటమి నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.సుబ్బారాయసాగర్ వద్ద వేద పండిత ులతో పూజలు చేసి,జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు అహర్నిశలు పాటు పడుతోందన్నా రు.ఎల్లనూరు మండలంలోని బొప్పేపల్లి చెరువుకు ప్రత్యేకంగా నీటి కేటాయింపుపై 40సంవత్సరాల రైతుల కళను కూటమి ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. గత ప్రభుత్వం కాలువల్లో పేరుకుపోయిన పూడికతీత పనులు కూడా చేయకుండా నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మిడ్ పెన్నార్ డ్యామ్ ఆదునీకరణ కొరకు దాదాపు 5.20కోట్లు నిధులు కేటాయించి పనులు కూడా పూర్తి అయ్యాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతు బాగుం డాలి అనే సంకల్పంతో రైతు పక్షపాతీగా వున్నారన్నారు. ప్రజల ఆశీస్సులు, దేవుని దీవెనలతో ఇలాంటి కార్యక్రమాలు రైతులతో కలిసి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎల్లప్పుడూ మీఇంటి ఆడపడుచుగా తనను ఆధరించి ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కోరారు. సుబ్బారాయసాగర్ నుండి చెరువులకు నీటి విడుదల గత సంవత్సర్ర కంటే ప్రస్తుతం 1నెల ముందు గానే విడుదల చేసామన్నారు.ఇప్పటికే ఇంకా కొంత ఆలస్యం అయిం దన్నారు. రాష్ట్రంలో తుపాన్ ప్రభావం కారణంగా ష ట్టర్ల గేట్లు మరమ్మ త్తులు కారనంగా ఆలస్యం జరిగింది. వీటిని వైసీపీ నాయకులు రాజకీయ లబ్ది కోసం రైతులను అయోమయంలో పడేలా చేయ డం దుర్మార్గపు చర్య అన్నారు.13న నీటి విడుదల కార్యక్రమం వున్నప్పటికి 12న నీటి విడుదలపై అనవసర మైన రాద్ధాంతాలు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వైసీపీ నేతలు ఓర్వలేక పోతున్నారని, గతంలో మంత్రిగా రాజకీయ అనుభవం వున్న ప్రస్తుత వైసీపీ నేత సాగునీటి విడుదల పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. ఏదేమైనా రైతన్నల కళను సాకారం చేసి తీర్చి తన మాట నిలబెట్టుకోంటానని వాగ్దానం చేశారు. ఈకార్యక్ర మంలో ఎచ్ ఎల్ సి అధికారులు ఎస్.ఈ. సుధాకర్ రావు,ఈఈ. పార్థసారధి,డిఈ. సూర్యనారాయణ,ఏఈ. శ్రీనివాసులు, ఎంపిడీవో. అలివేల మ్మ, డిప్యూటీ తహసీల్దార్ భాషా, సాగునీటి సంఘం అధ్యక్షులు,మండల రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్

శ్రీ సత్యసాయి జిల్లా, నవంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:

భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో పుట్టపర్తి లో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో విధుల నిర్వహణపై సిబ్బంది అందరూ అవగాహన కలిగి ఉండాలని, అనుక్షణం అప్రమత్తతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ లు పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి లోని గణేష్ సర్కిల్ వద్ద వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ఈ కంట్రోల్ రూమ్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రజా భద్రతను మరింత మెరుగుపరచడం, యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి భక్తి అనుభవాన్ని అందించడం అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో 247 ప్రకారం విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీసీటీవీ ఫీడ్, డ్రోన్ సహాయంతో సేకరించిన సమాచా రాన్ని ఆధారంగా గుర్తిం చిన సమస్యలను తగిన ప్రతిస్పందన బృందాలైన భద్రత, వైద్య, తదితర వాటికి స్వయంచాలకంగా బదిలీ చేయడం, కమ్యూనికేషన్‌ను క్రమబద్ధీ కరించడం, సత్వర, సమర్థవంతమైన చర్య లు తీసుకునేలా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మొత్తం 176 సీసీటీవీ కెమెరాలు మరియు 8 డ్రోన్లను ఏర్పాటు చేస్తున్నారని, సుమారు 100 మంది సిబ్బందితో మూడు షిఫ్టులుగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ , ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో సువర్ణ, డీఎఫ్ఓ చక్రపాణి, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్


హాజరైన ఆయా శాఖల అధికారులు

# ఆ ఠాణా మెట్లెక్కితే..కాసులు కరగాల్సిందేనా..

తాడిపత్రి, నవంబరు13, ప్రభాతవార్తః

తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని ఆ పోలీసు ఠాణా అధికారిది ఓ ప్రత్యేక శైలి.ఉన్నతాధికారులు ఎంత ఉతికి ఆరేసినా..లెక్కకు మించి మెమోలు జారీ చేసినా అతని సర్వస్వం సంపాదనే. ఆ అధికారి తీరును గమనిస్తున్న జనం ఈ అధికారిపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి కారణమేంటా అని ముక్కున వేలేసుకుంటున్నారు అంటే ఇక్కడి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

ఈ అధికారి స్టేషన్ పరిధిలో ఇటీవల ఓ మేజర్ అమ్మాయి, మైనర్ బాలుడు కలసి పారిపోయారు. జిల్లా కేంద్రంలో ఓ పోలీసు అధికారిని ఆశ్రయించిన ఈ జంటను ఇక్కడికి రప్పించారు. తల్లిదం డ్రులు, బంధువులు ఆ అమ్మాయికి నచ్చచెప్పి, భవిష్యత్తును విశదీకరి ంచి ఇంటికి వచ్చేలా చేసుకున్నారు. యువతీ, యువకునికి కౌన్సి లింగ్ ఇచ్చి ఎవరి ఇంటికి వారిని పంపించారు. ఇంతవరకూ పోలీసుల చర్యలు భేష్. ఇక్కడి నుంచి అసలు పరీక్ష ఆ అమ్మాయి తండ్రికి ప్రారంభమైంది. ఇంత చేస్తే తమ గురించి పట్టించుకోరా అంటూ ఆ అధికారి తన దళారులను రంగంలోకి దింపాడు. అంతే రూపాయి గిర్రున తిరిగింది. ఆ తండ్రితో ఆ దళారులు రూ. లక్షతో బేరం మొదలు పెట్టి రూ. 85 వేలకు కుదుర్చి, సిబ్బందిని కూడా తమ అధికారే చూసుకుంటాడని ఆ సొమ్మును తమ స్వామికి అప్పగించారు. జిల్లా కేంద్రంలో ఆశ్రయమిచ్చిన అధికారికి కూడా ఇవ్వాలంటూ మరో రూ. 35 వేలు వసూలు చేశారు. ఇదంతా గమనిస్తున్న సదరు స్టేషన్‌లోని మరో అధికారి కేసు నేను కడితే కాసులు అతనికిస్తారా అంటూ సదరు తండ్రిపై కళ్లెర్ర చేయడం, తమ అధికారి తమకు పైసా ఇవ్వలేదంటూ సిబ్బంది కారాలు మిరియాలు నూరడం ఆ స్టేషన్ పరిధిలోని జనాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# సమ్మేటివ్ అసెస్మెంట్-I పరీక్షలను తనిఖీ చేసిన డిఈఓ

## - జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు

కూడేరు, నవంబర్ 13 ప్రభాతవార్త

కూడేరు మండలంలోని ఉదరిపికొండ ఉన్నత పాఠశాలను డిఇఓ ప్రసాద్ బాబు, ఎండిఎం అసిస్టెంట్ డైరెక్టర్ మునీర్ ఖాన్ సందర్శించారు. సమ్మేటి అసెస్మెంట్ వన్ పరీక్షలలో భాగంగా మధ్యాహ్నం ఆరు ఏడు తరగతుల విద్యార్థులు రాస్తున్న గణితం పరీక్షను పరిశీలించారు. అదేవిధంగా వివిధ తరగతుల విద్యార్థులను చదివించడం జరిగింది. అలాగే కొత్తగా హై స్కూల్‌గా అప్‌గ్రేడ్ అయిన సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత 100 తీసుకురావాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఇందులో హెచ్ఎం హరి శ్రీ, ఉపాధ్యాయులు నాగరాజు తదితరులు ఉన్నారు.

# వైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన

## ముఖ్య అతిథులుగా హాజరైన అంబిక లక్ష్మినారాయణ, కాలువ శ్రీనివాసులు, ఎంఎస్ రాజు,గుండుమలతిప్పేస్వామి

గుడిబండ నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మినారాయణ, రాయదుర్గం ఎంఎల్ఏ కాలువ శ్రీనివాసులు, మడకశిర ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి,తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వారికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి వేటగాడి నుండి మహర్షిగా ఎదిగిన తీరును ప్రజలకు వివరించారు. తదనంతరం ఎంఎల్ఏ కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.అలాగే మండల కేంద్రంలో వాల్మీకి భవనం ఏర్పాటుకు సహకరిం చాలని ఎంఎల్ఏ లు, ఎంపీలను మండల వాల్మీకి అధ్యక్షుడు జనార్దన్ కోరారు.ఈ కార్యక్రమం లో వక్కలిగ కార్పోరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, తెదేపా మండల అధ్యక్షులు లక్ష్మీన రసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దన కుంటప్ప, డైరెక్టర్ ప్రకాష్, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజు నాథ్, ఎంపిటిసి వనజా శశిధర్, క్లస్టర్ ఇంచార్జీ బాలే పల్లి రా జు, మాజీ ఎంపి టిసిలు భోజ రాజు, రాజేంద్ర, వెంకటే ష్, జనార్దన్, బాదిపల్లెప్ప తదిత రులు పాల్గొన్నారు.


విగ్రహ ప్రతిష్టాపనలో ఎంపి,ఎంఎల్ఏలు

# ఘనంగా అంతర్జాతీయ దత్తత మాసం

సోమందేపల్లి నవంబర్ 13 ప్రభాతవార్త

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రమీల ఆదేశాల మేరకు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్ ఆదేశాల మేరకు సోమందేపల్లి ప్రాజెక్ట్ గోరంట్ల మండల పరిధిలో ఉన్నటువంటి గుడిసెలలో నివసిస్తున్న ప్రజలకు ఐసిడిఎస్ దిదిశివీ శాంత లక్ష్మి సూచనలతో సూపర్వైజర్ నాగరాణి అధ్యక్షతన కౌన్సిలర్ శివలత అంతర్జాతీయ దత్తతమాసం గురించి వివరించడం జరిగింది. ఇందులో చట్టపరమైన దత్తత గురించి పిల్లలు లేని దంపతులకి చట్టపరంగా పిల్లలను దత్తత తీసుకోవడం గురించి తెలియజేయడమైనది. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ, స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీ గురించి గ్రామ ప్రజలకు పిల్లలను దత్తత తీసుకునే తల్లిదండ్రులు శారీరకంగా, మానసికంగా భావోద్వేగపరంగా స్థిరంగా, ఆర్థికంగా స్థోమత కలిగి ఉండాలి వారికి ఎటువంటి ప్రాణాంతకమైన వైద్య పరిస్థితి ఉండకూడదు .ఒంటరి మగ తల్లిదండ్రులు మగ బిడ్డను మాత్రమే దత్తత తీసుకోవచ్చు ఒంటరి మహిళా తల్లిదండ్రులు ఏ లింగానికి చెందిన బిడ్డనైనా దత్తత తీసుకోవచ్చు వివాహిత దంపతులు ఏ లింగానికి చెందిన బిడ్డనైనా దత్తత తీసుకోవచ్చు, వారికి ఇప్పటికే ఏ లింగానికి చెందిన బిడ్డ ఉన్నా లేకపోయినా దత్తత తీసుకోవచ్చు. పిల్లలను దత్తత తీసుకోవడానికి కావలసిన పత్రాలు దత్తత తీసుకునేవారి వ్యక్తిగత గుర్తింపు పత్రాలు, చిరునామా రుజువు, వివాహ ధృవీకరణ పత్రం (వివాహితులైతే), వైద్య ధృవీకరణ పత్రాలు, ఆదాయ రుజువు పత్రాలు అవగాహన కల్పించ డం జరిగింది.

నిరాదరణలో ఉన్నటు వంటి పిల్లలను ము ళ్ళ పొదల్లోని, చెత్తకుప్పలలోను పిల్లలను గుర్తించిన వెంటనే గ్రామ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగాలకి తెలియ జే యాలని చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి హేమావతి ,తివిలీ, అంగన్వాడి టీచర్లు ప్రమీల , పద్మావతి, ఆశా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి

## అభివృద్ధి పనులను వేగవంతం చేయండిఅహుడ చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్పర్సన్ జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అర్జీదారులు సమర్పించిన సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని అహుడ చైర్మన్ టిసి వరుణ్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక అహుడా కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో చైర్మన్ టీసి వరుణ్, వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ పలు అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచించారు. అనంతరం అహుడ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలకు సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. ఎం ఐ జి లేఔట్ లో అభివృద్ధి పనులను మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతపురం నగరంలో పింక్ టాయిలెట్ల నిర్మాణం, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు తదితర పనులను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కే ఎం డి.ఇషాక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుష్యంత్, డి ఈ రేవంత్, జే పి ఓ హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ జ్యోతి తదితరులు పాల్గొ న్నారు.


అర్జీలను స్వీకరిస్తున్న చైర్మన్ టీసి వరుణ్ తదితరులు

# అనుమతితో మట్టి రవాణా చేస్తే హర్షిస్తాం - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 13 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా బుక్కరాయ సముద్రం మండల పరిధిలో మట్టి రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులు ప్రభుత్వ అనుమ తితో మట్టి రవాణా చేస్తే హర్షిస్తామని, అక్రమ తరలింపు అయితే చర్యలు తీసుకుంటామని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హెచ్చరించారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండ లంలోని కొండలు, గుట్టలు, ఇతర ప్రాంతాల నుంచి ఎటువంటి అను మతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వడం, రవాణా చేయడం చట్టపరంగా నేరం. ఈ నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ అధికారులు అక్రమ మట్టి రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

అయితే మైనింగ్, జియాలజీ శాఖ నుంచి అనుమతి పొంది రాయల్టీ చెల్లించి, లీజు గల భూముల నుంచి మట్టిని తవ్వి రవాణా చేస్తే ఎటువంటి అభ్యంతరం ఉండద న్నారు. ప్రభు త్వ నిబంధనలను పాటించి చట్టపరంగా మైనింగ్ జియాలజీ శాఖ అనుమ తితోనే మట్టి రవాణా చేయాలన్నారు. మొన్నటి వరకు మట్టి అక్రమ ంగా తరలి పోతోందని విమర్శ లు చేశారు. నేడు రూల్స్ ప్రకారం జరుగుతున్న దాన్ని వ్య తిరేకిస్తున్నారు. ఇలా ఏం చేసినా రాజకీ యం చేయడం సర్వసాధారణ మైంద న్నారు. కూటమి ప్రభు త్వానికి నియమ నిబంధన లు ఉన్నాయి. వాటికి కట్టుబడి పని చేస్తాం. గత వైసిపి ప్రభు త్వం మాదిరి కొండలను సైతం అక్రమంగా తరలించేటువంటి విధానానికి మే ము వ్యతిరేకం. అక్రమ మట్టి తవ్వకం, రవా ణా చేస్తే కచ్చి తంగా చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.


ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ప్రవాసాంధ్ర నేతలు

## - వైఎస్ఆర్‌సిపి బలోపేతంపై చర్చ - వైఎస్ఆర్‌సిపి ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, నవంబర్ 13 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో వివిధ దేశాల నుంచి వచ్చిన పలువురు ప్రవాసాంధ్ర నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, ప్రవాసాంధ్రులను వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి పరిచయం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయాలని ఆ దిశగా సమన్వయం కొనసాగిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. మరోసారి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిని కలిసేందుకు అవకాశం కల్పించినందుకు, సమన్వయం చేసినందుకు ఆలూరు సాంబశివారెడ్డికి ప్ర త్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్‌కుమార్, శ్రీహరి, వంశీకృష్ణరెడ్డి (ఆస్ట్రేలియా), శివ (దర్భకుల, యుఎస్ఎ), రాజేశ్వరయాదవ్ (యుకె), పి.గంగిరెడ్డి, షేక్ బాబ్జాన్ కువైట్ పాల్గొన్నారు.


: వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో ప్రవాసాంధ్ర నేతలు


వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో ప్రవాసాంధ్రులు, ఆలూరు సాంబశివారెడ్డి

# సీసీ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త

పుట్టపర్తి పట్టణంలో సత్య సాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా వేగవంతంగా అభివృద్ధి పనులు ప్రభుత్వం చేపట్టింది. గురువారం ఈ మేరకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి మున్సిపాలిటీలోని కోవెలగుట్టపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మున్సిపాలిటీలో విరివిగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని ఇందులో భాగంగా సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇంకా ఎక్కడైనా సిసి రోడ్లు నిర్మాణాలు ఉంటే తమ దృష్టికి తెస్తే నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటరమణమ్మ, టిడిపి నాయకుడు రాజశేఖర్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, తదిత రులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

# ఎస్కేయూ మాజీ ఇంచార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ శుభ ఆకస్మిక మరణం

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఇన్చార్జ్ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ శుభ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగ ప్రొఫెసర్ గా, విభాగాధిపతిగా, సిడిసి డీన్, రెక్టార్, ఇంచార్జ్ ఉపకులపతిగా ఎస్కేయూకు సేవలందించారు. ఆమె ఉదయం అనారోగ్యంతో హైదరాబాదులో మృతి చెందారు. భర్త ప్రొఫెసర్ చౌదోజి రావు ఎస్కేయూ పాలిమర్ సైన్స్ విభాగ ప్రొఫెసర్‌గా పదవి విరమణ చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు అనేక అవార్డులు అందుకున్నారు. ఇటీవల సీఈజ్ ఉమెన్ ఇన్ కెమిస్ట్రీ అనే లండన్‌కు చెందిన పుస్తకంలో ఆమె ఫోటో ప్రచురితమైంది. ప్రపంచవ్యాప్తంగా 30 మంది మహిళ కెమిస్ట్రీ ప్రొఫెసర్లలో ఈమెకు చోటు లభించింది. వీరి అంత్యక్రియలు అనంతపురం శారద నగర్, శుభ నిలయం, 28/3/255, నాలుగవ క్రాస్‌లో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి అంత్యక్రియలు ప్రారంభమవుతాయని ప్రొఫెసర్ చౌదోజిరావు తెలిపారు.

**పలువురి సంతాపం.. :** ఎస్కేయూ మాజీ రెక్టార్, ఇంచార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ శుభ మరణం పట్ల పలువురు సంతాపం ప్రకటించారు. జేఎన్టీయూ ఉపకులపతి ప్రొఫెసర్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణయ్య, ఓఎస్‌డి ప్రొఫెసర్ దేవన్న, ఎస్కేయూ ఇన్చార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ అనిత, రెక్టార్ ప్రొఫెసర్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ డాక్టర్ రమేష్ బాబు, ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్ బాబు, ప్రొఫెసర్ దశరథ రామయ్య, ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు తిమ్మప్ప, బీసీ ఉద్యోగ సంఘ కార్యదర్శి మల్కారి లక్ష్మణరావు, టైం స్కేల్ సంఘ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు, వికలాంగుల సంఘ ఎస్కేయూ అధ్యక్షుడు పెద్దన్న, ప్రొఫెసర్లు నాన్ టీచింగ్ ఉద్యోగులు సంతాపం తెలిపారు.


ప్రొఫెసర్ శుభ


భర్త ప్రొఫెసర్ చౌదోజి రావుతో ప్రొఫెసర్ శుభ